క్లుప్తంగా

విద్య, ఉపాధి అవకాశాలపై గణన

వేంపల్లె : విద్య, ఉపాధి లేని యువతపై స్థానిక వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్–1 ఆధ్వర్యంలో సర్వే నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ యోగాంజనేయులు తెలిపారు. వేంపల్లె పరిధిలోని మదీనాపురం కాలనీలో జరుగుతున్న ప్రత్యేక ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా సోమవారం ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఓబుళరెడ్డి మాట్లాడుతూ ఈ సర్వే వలన కాలనీలోని ప్రజల జీవన విధానం ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

లింగాల ఎస్ఐగా బీవీ కృష్ణయ్య

లింగాల : స్థానిక పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఎస్ఐగా బీవీ కృష్ణయ్య బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస్ఐగా పనిచేస్తున్న రవికుమార్ బద్వేలుకు బదిలీ కావడతో ఆయన స్థానంలో బీవీ కృష్ణయ్యను నియమించారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలు జరిగితే వెంటనే తమకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

నిష్పక్షపాతంగా విధులు నిర్వహిస్తా

సింహాద్రిపురం : నిష్పక్షపాతంగా విధులు నిర్వహిస్తానని ఎస్ఐ అనిల్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈయన రేణిగుంట రైల్వే ఎస్ఐగా పనిచేస్తూ సింహాద్రిపురం ఎస్ఐగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఏవైనా గ్రామాల్లో సమస్య లుంటే పోలీసుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కార మార్గాలు తెలుసుకోవాలన్నారు. చట్టాన్ని తమ చేతిలోకి తీసుకుంటే ఎంతటి వారినైనా ఉపేక్షించేదిలేదని ఆయన హెచ్చరించారు.

పులివెందుల మున్సిపల్ కమిషనర్ బాధ్యతల స్వీకరణ

పులివెందుల టౌన్ : పులివెందుల మున్సిపల్ కమిషనర్‌గా రమణారెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి చిత్తూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌గా బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్‌గా పనిచేస్తున్న రమణారెడ్డి పులివెందుల మున్సిపల్ కమిషనర్‌గా బదిలీపై ఇక్కడికి వచ్చారు.

మెరిట్ స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తు చేసుకోండి

పులివెందుల టౌన్ : దివంగత కె.సి.పుల్లయ్య స్మారకార్థం ప్రొద్దుటూరు కె.సి.పుల్లయ్య ఫౌండేషన్ ప్రతి ఏడాది ప్రతిభావంతులైన విద్యార్థులకు అందించే ఉపకార వేతనాలకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని వికలాంగుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షుడు ఇ.రఘునాథరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్, మెడిసిన్, బీఈడీ, ఎంబీఏ, పాలిటెక్నిక్ తదితర కోర్సులలో ఈ విద్యా సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఇందుకు అర్హులన్నారు. ఆసక్తిగల విద్యార్థులు తమ వివరాలను కె.సి.పుల్లయ్య ఫౌండేషన్.ఓఆర్‌జీ.ఇన్ అనే వెబ్‌సైట్‌లో వచ్చే నెల 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9247339815 అనే ఫోన్ నంబర్‌లో సంప్రదించాలన్నారు.

జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక

పెండ్లిమర్రి : నియోజకవర్గ స్థాయిలో కమలాపురంలో సోమవారం నిర్వహించిన బ్యాడ్మింటన్ మహిళా విభాగంలో పెండ్లిమర్రి మండలం పాతసంగటిపల్లె గ్రామ సచివాలయం పరిధిలోని క్రీడాకారిణిలు శివమౌనిక, వరలక్ష్మిలు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. ఆ విద్యార్థినులకు ఉపాధ్యాయులు అభినందించారు.

దరఖాస్తుల ఆహ్వానం

కమలాపురం : స్థానిక డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో 2024–25 విద్యా సంవత్సరానికి 5వ తరగతి (ఇంగ్లీష్ మీడియం), ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదివే విద్యార్థులు ఫిబ్రవరి 23వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ తులశమ్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థినులు 2011 సెప్టెంబర్ 1 నుంచి 2015 ఆగస్టు 31లోపు జన్మించిన వారే అర్హులని ఆమె అన్నారు. 2022–23లో 3వ తరగతి, 2023–24లో 4వ తరగతి చదువుతున్న వారే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని ఆమె అన్నారు. ఎస్సీలకు 75శాతం, బీసీ–సీకు 12 శాతం, ఎస్టీకి 6శాతం, బీసీకు 5శాతం, ఇతరులకు 2శాతం సీట్లు కేటాయించినట్లు ఆమె తెలిపారు. మార్చి 10న 10 గంటల నుంచి 12 గంటల మధ్య ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని పూర్తి వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని ఆమె అందులో పేర్కొన్నారు.

డ్రైవర్లకు కంటి పరీక్షలు

పులివెందుల రూరల్ : జాతీయ భద్రత మాసోత్సవాలలో భాగంగా సోమవారం పులివెందుల పట్టణంలోని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో ఎంవీఐ బీవీ ప్రసాద్ ఆధ్వర్యంలో ఆటో, బస్సు డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాల ఆంజనేయులు డ్రైవర్లకు కంటి పరీక్షలు చేసి వారికి సరిపడా కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఎంవీఐ బీవీ ప్రసాద్ మాట్లాడుతూ డ్రైవర్లకు కంటి చూపు బాగుంటేనే డ్రైవింగ్ సక్రమంగా చేయగలుగుతారన్నారు. రోడ్డు భద్రతా నియమాలను డ్రైవర్లు తప్పనిసరిగా పాటించాలన్నారు. కార్యక్రమంలో ఎంవీఐ సిబ్బంది, ఆటో, బస్సు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి

కొండాపురంలో వైఎస్సార్ ఆసరా నాలుగో విడత కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి


వైఎస్సార్ ఆసరా మెగా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి


పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

కొండాపురం : డ్వాక్రా రుణాలు మాఫీ చేసి మహిళల ఆర్థికాభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక రాఘవేంద్రస్వామి ఫంక్షన్ హాల్‌లో నాల్గో విడత వైఎస్సార్ ఆసరా పంపిణీ కార్యక్రమం జరిగింది. సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ 2019 ఎన్నికల ముందు మండలంలో రూ.12.89 కోట్ల డ్వాక్రా రుణాలు ఉండగా వాటిని నాలుగు విడతల్లో మాఫీ చేశామన్నారు. దీంతో 3927 మందికి లబ్ధి చేకూరిందన్నారు. వైఎస్ జగన్ మాటిస్తే దానిని అమలు చేస్తారని చెప్పడానికి ఇదే ఉదాహరణ అని తెలియజేశారు. 2014లో ఎన్నికల సమయంలో డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తామని చెప్పి మహిళలను నమ్మించి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు వారిని నట్టేట ముంచారన్నారు. సంక్షేమంతో ప్రతి పేదవాడికి పెద్ద కొడుకుగా, అన్నగా అండగా నిలుస్తోంది సీఎం జగన్ అన్నారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్ జగన్‌ను ఆశీర్వదించాలని కోరారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం స్వయం సహాయ సంఘాల మహిళలకు నాలుగు విడతల్లో పూర్తి రుణ మాఫీ చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి మహిళలు క్షీరాభిషేకం చేశారు. జై జగన్ అంటూ నినదించారు.

చంద్రబాబు బూటకపు హామీలను నమ్మి మోసపోకండి

ఎన్నికలు దగ్గరపడుతున్న సందర్భంగా మోసపూరిత వాగ్దానాలతో టీడీపీ నాయకులు నమ్మించడానికి మీ ఇంటి వద్దకు వస్తారని.. ప్రజలే వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. చంద్రబాబు, ఆ పార్టీ నాయకుల మాటలు నమ్మితే సంక్షేమ పథకాలు అందకపోవడమే కాక రాష్ట్రం అధోగతి పాలవ్వడం ఖాయమని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నాగప్రసాద్, వెలుగు ఏరియా కో–ఆర్డినేటర్ ధనంజనేయ, ఏపీఎం ఓబులేసు, ఎంపీపీ లక్ష్మీదేవి, జెడ్పీటీసీ ఎద్దు భారతి వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు చింతా రాజారెడ్డి, మండల కన్వీనర్ జగదీశ్వర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు అల్లం సత్యం, వైస్ ఎంపీపీ విజయభాస్కర్‌రెడ్డి, కొండు రామిరెడ్డి, ఎంపీటీసీ బెడుదూరు సుకన్య, రామంజుల్‌రెడ్డి, బుజ్జి, క్రిష్ణయ్య, ప్రవీణ్, సాయి, చోటు, మండల యూత్ కన్వీనర్ లక్ష్మీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశ్వసనీయతకు నిదర్శనం సీఎం వైఎస్ జగన్

జమ్మలమడుగు : స్వాతంత్య్ర భారతంలో ప్రతి కుటుంబానికి సంక్షేమం అందించిన ఘనత ఒక్క వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదేనని జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని మోరగుడి గ్రామంలోని రచ్చబండ వద్ద నుంచి గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి సమస్యలను తెలుసుకొని అక్కడికక్కడే అధికారుల ద్వార పరిష్కరించారు. అదే విధంగా జగనన్న ఆరోగ్య సురక్ష కింద అందుతున్న వైద్య సేవలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్యానికి పెద్దపీట వేశారన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండటానికి ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష తీసుకొచ్చి ఇంటి వద్దనే వైద్య సేవలందిస్తున్నారన్నారు. గత నాలుగున్నర సంవత్సరాల నుంచి ప్రజలకు ఇచ్చిన హామీలతోపాటు ఇవ్వని హామీలను అమలు చేశామన్నారు. గతంలో 600 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు తర్వాత వాటిని పూర్తిగా విస్మరించి ప్రజాధనాన్ని దోపిడీ చేశారన్నారు. ప్రతిపక్షనేతగా పాదయాత్ర చేసి హామీలు ఇచ్చిన వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక తూచా తప్పక పాటిస్తూ విశ్వసనీయతకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచారన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే ఏ ఒక్క సంక్షేమ పథకం అందదని ప్రజలు ఆలోచించాలని తెలియజేశారు. కార్యక్రమంలో హస్త కళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ విజయలక్ష్మి, రమేష్, చంద్రమౌళి పాల్గొన్నారు.

మోడీకి అవకాశం ఇస్తే దేశం మరో శ్రీలంకనే


మాట్లాడుతున్న సీపీఐ నియోజకవర్గ ఏరియా కార్యదర్శి వెంకట్రాములు

వేంపల్లె : ప్రధానమంత్రి నరేంద్ర మోడికి మరో అవకాశం ఇస్తే దేశం మరో శ్రీలంకగా మారుతుందని సీపీఐ నియోజకవర్గ ఏరియా కార్యదర్శి వెంకట్రాములు విమర్శించారు. సోమవారం స్థానిక ఎస్టీయూ కార్యాలయంలో సీపీఐ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారమే పరమావధిగా పనిచేస్తూ ప్రజల ఆస్తులను అడ్డగోలుగా అమ్ముతూ దేశాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసిన బీజేపీకి మరొకసారి అవకాశం ఇస్తే దేశం పరిస్థితి మరో శ్రీలంక, పాకిస్తాన్ దేశాల మాదిరిగా తయారవుతుందని హెచ్చరించారు. వీటన్నిటి నుంచి ప్రజల దృష్టి మరల్చడానికి బీజేపీ మతాన్ని, పాకిస్తాన్ లాంటి అంశాలను తెరపైకి తెస్తోందన్నారు. దేశ అభివృద్ధిని మోడీ సర్కార్ 70 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లిందన్నారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. అలాగే ముడి చమురు ధరలు దారుణంగా పడిపోయి పెట్రోలు, డీజిల్, గ్యాస్ రేట్లు రోజురోజుకు పెరిగిపోతున్నాయన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు బాషా, కొత్తకాల్వ బ్రహ్మం, జకరయ్య, అంజనప్ప, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

మతి స్థిమితం కోల్పోయిన టీడీపీ నాయకులు


సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హేలు గంగాధరరెడ్డి

పులివెందుల : టీడీపీ నాయకులు బీటెక్ రవి, రాంగోపాల్‌రెడ్డిలు మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని సివిల్ సప్లయ్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ హేలు గంగాధరరెడ్డి పేర్కొన్నారు. సోమవారం పులివెందులలో ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిలు పులివెందుల ప్రాంత ప్రజల కోసం, ఈ ప్రాంత అభివృద్ధి కోసం నిత్యం పరితపిస్తున్నారన్నారు. వారు ఎంతో చిత్తశుద్ధితో వందల కోట్లతో ఈ ప్రాంతంలో అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. గడిచిన నాలుగేళ్లలో పులివెందులలో జరిగిన అభివృద్ధి వీరికి కనిపించలేదా అని ప్రశ్నించారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తల గురించి మాట్లాడుతున్న బీటెక్ రవి ముందు వారి పార్టీ గురించి తెలుసుకోవాలన్నారు. టీడీపీ హయాంలో ఏనాడైనా ఒక్క రూపాయైనా పులివెందుల అభివృద్ధి కోసం వారి నాయకుడి నుండి తెచ్చారా అని ప్రశ్నించారు. కేవలం తమ ఉనికి కోసం ప్రకటనలు ఇవ్వడం మానుకోవాలన్నారు. సీఎం వైఎస్ జగన్ గురించి మాట్లాడే అర్హత లేని ఈ నాయకులు ప్రకటనలు ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కార్యకర్తలు, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి బాగోగుల కోసం వైఎస్ కుటుంబం పరితపిస్తోందన్నారు. మీ లాగా మభ్యపెట్టే మాటలు చెప్పి మోసం చేయలేదన్నారు. నీరు – చెట్టు ద్వారా దోచుకుంది మీరేనని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా టీడీపీ నాయకులు ప్రజల కోసం పనిచేయాలని హితవు పలికారు.

వచ్చేనెల 5వతేదీకల్లా అభివృద్ధి పనులు పూర్తి చేయండి


మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి

సింహాద్రిపురం : వచ్చేనెల 5వ తేదీకల్లా మండల వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి పనులలో నాణ్యత లోపించకుండా పూర్తి చేయాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి వివిధ శాఖల అధికారులకు, మండల ప్రజాప్రతినిధులకు సూచించారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సభా భవనంలో ఎంపీడీఓ కృష్ణమూర్తి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ మండల వ్యాప్తంగా దాదాపు రూ.200 కోట్లకుపైబడి అభివృద్ధి పనులు పూర్తి కావస్తున్నాయన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ ఝాన్సీరాణి, ఎంపీపీ అరుణ, మండల రైతు సలహాదారు అరవిందనాథరెడ్డి, ఎంపీటీసీ జాఫర్, మండల కో ఆప్షన్ మెంబర్ నజీర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లాకు బదిలీ అయిన ఎంపీడీఓ కృష్ణమూర్తిని అధికారులు, ప్రజాప్రతినిధులు సత్కరించారు.

ప్రచార కరపత్రాలు విడుదల


ప్రచార కరపత్రాలను విడుదల చేస్తున్న ప్రిన్సిపల్ యోగాంజనేయులు, అధ్యాపకులు

వేంపల్లె : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024–25 విద్యా సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్ల కోసం ప్రచార కరపత్రాలను విడుదల చేసినట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యోగాంజనేయులు తెలిపారు. సోమవారం స్థానిక వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్, అధ్యాపకులు అడ్మిషన్ల ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ నాగేంద్ర, అధ్యాపకులు బాలకొండ గంగాధర్, మాధవరావు, డాక్టర్ సుధాకర్, రాజారెడ్డి, చక్రాయపేట మండలంలోని వివిధ ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, కస్తూర్బా బాలికల జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఆత్మీయ సభను విజయవంతం చేయాలి

వీరపునాయునిపల్లె : ఫిబ్రవరి 4వ తేదీన కడపలోని డీఎస్ఆర్ ప్యారడైజ్ ఫంక్షన్ హాలులో నిర్వహించబోవు కమలాపురం నియోజకవర్గ యాదవుల ఆత్మీయ సభను విజయవంతం చేయాలని వైఎస్ఆర్‌సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు బంగారు నాగయ్య యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వీరపునాయునిపల్లె మండల యాదవులతో సమావేశం నిర్వహించారు. ఆత్మీయ సభకు ప్రతి గ్రామం నుంచి యాదవ కులస్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చి మన సత్తా చాటాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలయ్య, చెన్నూరు మండల అధ్యక్షుడు చీర్ల సురేష్ యాదవ్, వైఎస్ఆర్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివ యాదవ్, వీరపునాయునిపల్లె మాజీ ఎంపీపీ వీరయ్యయాదవ్, వీరపునాయునిపల్లె మండల యాదవులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అధికారుల కొరడా


జేసీబీతో అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్న అధికారులు

జమ్మలమడుగు రూరల్ : మండల పరిధిలోని గూడెంచెరువు గ్రామంలో కొందరు అక్రమార్కులు అక్రమ కట్టడాలు నిర్మిస్తుండటంతో రెవెన్యూ అధికారులు కొరడా ఝులిపించారు. సోమవారం గ్రామంలో కొంత మంది అక్రమ కట్టడాలు నిర్మించారని రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు. దీంతో రెవెన్యూ అధికారులు గ్రామానికి జేసీబీ తీసుకెళ్లి ఒక బేస్ మట్టాన్ని తొలగించారు. వెంటనే బేస్ మట్టం నిర్మించిన వ్యక్తి తమకు పట్టాలు ఉన్నాయని అయిన అధికారులు తొలగించడాన్ని తప్పుబట్టారు. ఆక్రమణదారులు తొలగింపు పనులకు అడ్డుతగలడంతో అధికారులు వెను తిరిగారు. గ్రామంలో చాల మంది పట్టాలు లేకున్న అక్రమ నిర్మాణాలు చేపట్టారని తెలిసి కూడా అధికారులు అటు వైపు కన్నెత్తి చూడటం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

రాష్ట్రాభివృద్ధి వైఎస్ జగన్‌తోనే సాధ్యం


మొయిళ్లచెరువులో ప్రచారం నిర్వహిస్తున్న వీరప్రతాప్‌రెడ్డి, రఘునాథరెడ్డి

వీరపునాయునిపల్లె : రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమవుతుందని రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి అన్నారు. సోమవారం వారు మండలంలోని మొయిళ్లచెరువు, కొమ్మద్ది గ్రామాల్లో పార్టీ నాయకులతో కలసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వివరాలను అడిగి తెలుకొన్నారు. రాబోవు ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి మళ్లీ జగన్‌ను ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరముందని వివరించారు. ఈ కార్యక్రమంలో జగనన్న సురక్ష పరిశీలకుడు రాజుపాలెం జగన్‌మోహన్‌రెడ్డి, స్థానిక నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, గృహ సారథులు పాల్గొన్నారు.

యాదవుల ఆత్మీయ మహాసభను విజయవంతం చేయండి


ఆత్మీయ మహాసభ కరపత్రాలు విడుదల చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

కమలాపురం : ఫిబ్రవరి 4వ తేదీన తిరుపతి బైపాస్ రోడ్డులోని డీఎస్ఆర్ ప్యారడైజ్ ఫంక్షన్ హాల్‌లో జరగనున్న యాదవుల ఆత్మీయ మహాసభను విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలయ్య యాదవ్, కమలాపురం, చెన్నూరు ఎంపీపీలు గండి భాస్కర్, చీర్ల సురేష్ యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మహాసభ కరపత్రాలు వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 4వ తేదీన ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగే ఈ ఆత్మీయ మహాసభకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ అతిరథ మహారథులు హాజరవుతున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు బంగారు నాగయ్య, శివ యాదవ్, రవి శంకర్, అయ్యవార్ యాదవ్, నరసయ్య, చంద్ర యాదవ్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

జగనన్ననే సీఎం చేసుకుందాం


కమలాపురంలో ఇంటింటి ప్రచారంలో నేతలు


వల్లూరు : డి.కొత్తపల్లెలో ఇంటింటి ప్రచారం

కమలాపురం : ప్రస్తుతం అందుతున్న సంక్షేమ పథకాలన్నీ కొనసాగాలంటే జగనన్ననే సీఎం చేసుకుందామని వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. గంగాధర్ రెడ్డి, నిఖిల్ రెడ్డి ఆధ్వర్యంలో 17వ కౌన్సిల్ వార్డులో, ఎస్సీ పుల్లారెడ్డి, మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి, మస్తానయ్య, దేవదానం ఆధ్వర్యంలో 7, 10వ కౌన్సిల్ వార్డుల్లో ఇంటింటికి తిరిగి జగనన్నకే ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. గఫార్, ఇస్మాయిల్, రాజారెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, సుగంధి, ఖాజా హుసేన్, మోనార్క్, టీవీ సుబ్బరాయుడు, విశ్వనాథ్ రెడ్డి, శంకర్ రెడ్డి, శివ క్రిష్ణారెడ్డి, షావలి, సుధీర్, జంగంరెడ్డి, సావిత్రమ్మ పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు

పెండ్లిమర్రి : రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రారెడ్డి అన్నారు. మండలంలోని తుమ్మలూరు, గోపరాజుపల్లె గ్రామాల్లో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు రమణారెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులు, ఎంపీటీసీ ఈశ్వరయ్య, నాయకులు నాగిరెడ్డి, రవీంద్రారెడ్డి, సుధాకర్‌రెడ్డి, దర్బార్, ఈశ్వర్ రెడ్డి, సుబ్బరామిరెడ్డి, రాజారెడ్డి పాల్గొన్నారు.

జగన్‌తోనే సంక్షేమ పథకాలు కొనసాగింపు

వల్లూరు: వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను కొనసాగించడం సీఎం వైఎస్ జగన్‌తోనే సాధ్యమని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్, మాజీ జెడ్పీటీసీ అబ్బిరెడ్డి వీరారెడ్డి అన్నారు. డీ కొత్తపల్లెలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ వెంకట సుబ్బయ్య, మాజీ సర్పంచ్‌లు హరి కేశవ రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, సర్పంచ్ కుళాయప్ప, నాయకులు ఇందిరెడ్డి శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఆడుదాం ఆంధ్రా పోటీలు


విజేతలకు బహుమతులు అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, అధికారులు

కమలాపురం : ఈ నెల 24వ తేదీ నుంచి స్థానిక సీఎస్ఐ చర్చి మైదానంతో పాటు గురుకుల పాఠశాలలో జరుగుతున్న నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు సోమవారం ముగిసాయి. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖో–ఖో, బ్యాడ్మింటన్ పోటీలను బాల బాలికలకు వేరు వేరుగా నిర్వహించారు. ఈ పోటీల్లో క్రికెట్ బాలుర విభాగంలో వల్లూరు, వీఎన్‌పల్లె, కమలాపురం వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచారు. బ్యాడ్మింటన్ బాలుర విభాగంలో కమలాపురం, చెన్నూరు, సీకే దిన్నె, బాలికల విభాగంలో పెండ్లిమర్రి, కమలాపురం, వల్లూరు విజేతలుగా నిలిచారు. కబడ్డీ బాలుర విభాగంలో చెన్నూరు, వల్లూరు, సీకే దిన్నె, బాలికల విభాగంలో చెన్నూరు, వల్లూరు, వీఎన్ పల్లె విజేతలుగా నిలిచారు. ఖో–ఖో బాలుర విభాగంలో సీకే దిన్నె, కమలాపురం, వీఎన్ పల్లె, బాలికల విభాగంలో వల్లూరు, సీకే దిన్నె విజేతలుగా నిలిచారు. వాలీబాల్ బాలుర విభాగంలో చెన్నూరు, కమలాపురం, పెండ్లిమర్రి విజేతలుగా నిలిచారు. విజేతలకు వైఎస్సార్ సీపీ నాయకులు ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, సుమిత్రా రాజశేఖర్ రెడ్డి, ఎస్సీ పుల్లారెడ్డి, నిఖిల్‌రెడ్డి, చెన్నకేశవరెడ్డి, స్పెషలాఫీసర్ నరసింహారెడ్డి, ఎంపీడీఓ జ్యోతి తదితరులు ప్రైజ్ మనీతోపాటు ట్రోఫీ, మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేశారు.

విద్యార్థుల్లో చైతన్యం నింపేందుకే క్రీడాపోటీలు

పులివెందుల రూరల్ : దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులలో చైతన్యం నింపేందుకే పులివెందుల పట్టణంలోని లయోలా డిగ్రీ కళాశాలలో మినీ క్లస్టర్ స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు న్యూఢిల్లీ యునైటెడ్ ఆర్గనైజింగ్ స్కూలు ఆర్గనైజింగ్ సెక్రటరీ నీనా జాస్మిన్ తెలిపారు. సోమవారం స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చిన్న పిల్లలలో దేశ సంస్కృతి, సంప్రదాయాలతోపాటు వారిలో చైతన్యం తీసుకొచ్చి పలువురికి స్ఫూర్తిగా నిలబడాలనే లక్ష్యంతో ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో విద్యాధరి పాఠశాల కరస్పాండెంట్ భానుప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

నేడు మైలవరంలో 'వైఎస్సార్ ఆసరా'

జమ్మలమడుగు రూరల్ (మైలవరం) : మైలవరం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో మంగళవారం ఉదయం 10 గంటలకు 4వ విడత వైఎస్సార్ ఆసరా కార్యక్రమం ఉంటుందన్నారు. కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ధన్నవాడ మహేశ్వరరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. లబ్ధిదారులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

వల్లూరు : కమలాపురం ఎమ్మెల్యే పీ రవీంద్రనాథ రెడ్డి మంగళవారం ఉదయం వల్లూరు మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటిస్తారని వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మొదట పైడికాలువ గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. పెద్దలేబాక గ్రామంలో నూతనంగా నిర్మించిన విలేజ్ హెల్త్ క్లీనిక్‌ను ప్రారంభిస్తారని తెలిపారు. కొప్పోలు గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లీనిక్ భవనాలను ప్రారంభిస్తారన్నారు. గంగాయపల్లెలో ఏపీ మోడల్ స్కూల్ క్రీడా మైదానంలో వైఎస్ఆర్ ఆసరా సంబరాల్లో పాల్గొంటారన్నారు.

అంబకపల్లెలో డీకేటీ పట్టాల పంపిణీ

లింగాల : లింగాల మండలం అంబకపల్లె గ్రామంలో సోమవారం 34 మంది భూమిల్లేని నిరుపేదలకు డీకేటీ పట్టాలను పంపిణీ చేశారు. సీఎం వైఎస్ జగన్, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిల కృషితో భూమిల్లేని నిరుపేదలకు డీకేటీ పట్టాలు అందించినట్లు సర్పంచ్ రమాదేవి అన్నారు. భూములు సాగు చేసుకుని మంచి దిగుబడులు సాధించి.. భూమిలేని నిరుపేదలు ఆర్థికంగా ముందుకు సాగాలని వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు బాబురెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు వెంగల్‌రెడ్డి, నాగభూషణంరెడ్డి, ఆర్ఐ సురేంద్ర, వీఆర్ఓలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

రైతులు టెక్నాలజీని వినియోగించుకోవాలి

వల్లూరు : పంటల సాగులో రైతులు టెక్నాలజీని సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు సాధించడానికి కృషి చేయాలని ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డా ఏ వీరయ్య అన్నారు. మండలంలోని దుగ్గాయపల్లె గ్రామ సచివాలయం వద్ద సోమవారం కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మహానంది వ్యవసాయ కళాశాల నాలుగవ సంవత్సరం విద్యార్థులు నిర్వహించిన రైతు సదస్సు, వ్యవసాయ ప్రదర్శనలో ఆయన మాట్లాడారు. ఏరువాక కేంద్రం సమన్వయకర్త డా టీ మురళీ కృష్ణ , కీటక విభాగం ప్రధాన శాస్త్రవేత్త డా ఎం సునీల్ కుమార్, మహానంది వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా కేఎస్ఎస్ నాయక్ పంటల సాగులో మెలకువలు తెలిపారు.

ప్రైజ్ మనీ ప్రకటించింది క్రికెట్‌కు మాత్రమే

కమలాపురం : ఆడుదాం ఆంధ్రా పోటీల్లో ప్రభుత్వం ప్రకటించిన ప్రైజ్ మనీతో పాటు ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి కేవలం క్రికెట్‌కు మాత్రమే ప్రైజ్ మనీ పెంచినట్లు చెప్పారని వైఎస్సార్ సీపీ నాయకులు ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, సుమిత్రా రాజశేఖర్ రెడ్డి, ఎస్సీ పుల్లారెడ్డి తెలిపారు. సోమవారం వారు స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆడుదాం ఆంధ్రా పోటీల్లో క్రికెట్ పోటీల ప్రారంభోత్సవానికి అధికారులు ఎమ్మెల్యేను చీఫ్ గెస్ట్‌గా పిలిచారన్నారు. క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే క్రికెట్ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించాలని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తన సొంత నిధులతో ప్రైజ్ మనీ పెంచి ఇస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారే గానీ అన్ని ఈవెంట్ల గురించి చెప్పలేదని వారన్నారు. కమ్యునికేషన్ గ్యాప్ వల్ల ఈ ప్రైజ్ మనీ విషయంలో పొరపాటు జరిగిందన్నారు. ఎమ్మెల్యే క్రికెట్ టీం విజేతలకు ప్రకటించిన మేరకు ప్రైజ్ మనీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని మిగిలిన ఈవెంట్ల క్రీడాకారులు అర్థం చేసుకోవాలని వారన్నారు.

అందరికీ మేలు జరిగేలా రైతు బజారు

– వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప

పులివెందుల రూరల్ : రైతులు తాము పండించిన పంటను రైతు బజారులో అమ్ముకునేందుకు, వాటిని కొనుగోలు చేసేందుకు ప్రజలకు మేలు జరిగేలా త్వరలో రైతు బజారు వినియోగంలోకి రానుందని వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప తెలిపారు. సోమవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పులివెందుల మార్కెట్ యార్డు ఆవరణంలో కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన రైతు బజారును ఇటీవల కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ప్రారంభించారన్నారు. ఆకు కూరలు, కూరగాయలు పండించే రైతులు నేరుగా ఇక్కడ పంట ఉత్పత్తులు విక్రయించుకునే అవకాశం ఉందన్నారు. ఆకు కూరలు, కూరగాయలు తక్కువ ధరలకే ప్రజలకు లభిస్తాయన్నారు. ఆయన వెంట మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ సర్వోత్తమరెడ్డి ఉన్నారు.